https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 గురువారం సెప్టెంబర్ 21-2023 https://vijayamdaily.com



## లోక్ సభలో మహిళా బిల్లుపై
# నామ గళం

- బిల్లును బీఆర్ఎస్ స్వాగతిస్తోంది : నామ
- 2024 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి : నామ నాగేశ్వరరావు
- జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? : నామ
- 2014 జూన్‌లో తెలంగాణా మొదటి సమావేశాల్లోనే మహిళా బిల్లుకు సీఎం కేసీఆర్ ఆమోదం
- బిల్లు కేంద్రానికి పంపి 10 ఏళ్లయింది
- లోక్ సభలో మహిళా బిల్లుపై చర్చలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు గళం




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20(విజయం న్యూస్):
సుదీర్ఘ కాలం తర్వాత చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపటం సంతోషంగా ఉందని,బిల్లును బీఆర్ఎస్ స్వాగతిస్తుందని ,అయితే ఇందుకు సంబంధించి జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో వెల్లడించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## రాష్ట్రంలో బీఆర్ఎస్ పని
# ఖతం..!

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఆరు గ్యారెంటిలతో అధికారం తథ్యం
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు,పిసిసి సభ్యులు మహమ్మద్ జావేద్ 2లో..



## ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో
2లో..

# లగ్జరీ ఏసీ బస్సులు
# రయ్..రయ్

### లాంఛనంగా ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ

### ఐటీ కారిడార్‌లో త్వరలోనే మరిన్నీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు

(ఖమ్మం-విజయం న్యూస్)
హైదరాబాద్‌లో కాలుష్యనివారణకు పర్యావరణహితమైన "ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ" ఏసీ బస్సులను ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అందుబాటులోకి తీసుకొచ్చింది. మొత్తం 50 గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ సర్వీసుల్లో మొదటి విడతలో 25 బస్సులను సంస్థ వీసీ అండ్ ఎండీ శ్రీ వి.సి.సజ్జనర్, ఐ.పి.ఎస్ గారితో కలిసి తెలంగాణ రవాణా శాఖ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఈ బస్సుల ప్రత్యేకతలను వారు పరిశీలించారు. ఈ నెల 23 నుంచి ఈ బస్సులు నగర ప్రయాణికులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండనున్నాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో బుధవారం "ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ" ఏసీ బస్సుల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ కష్టాల్లో ఉన్నా ప్రజలకు రవాణా కష్టాలు రాకుండా మెరుగైన, నాణ్యమైన




సేవలను అందిస్తూనే ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను మరింతగా పెంచేలా టీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

## ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో

# లగ్జరీ ఏసీ బస్సులు.. రయ్ రయ్..!

(మొదటి పేజీ తరువాయి..)

ప్రైవేట్ కు ధీటుగా టీఎస్ఆర్టీసీ పనిచేస్తోందన్నారు. టీఎస్ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ గారు బాధ్యతలు స్వీకరించాక గత రెండేళ్ల కాలంలోనే ఎన్నో మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. నగరం నలుదిక్కుల విస్తరించి ఉండటంతో మెట్రోకు అనుసంధానంగా రవాణా సేవలు మెరుగుపడుతున్నాయని, త్వరలోనే ఒక్క కార్డుతో అన్ని రకాల ప్రయాణాలు చేయొచ్చని చెప్పారు. ప్రపంచమంతా ఎలక్ట్రిక్ యుగం నడుస్తుందని, ఇతర దేశాలతో పోల్చితే మన దేశం లో ఇంకా తక్కువగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందన్నారు. వచ్చే తరాలకు వాయు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించాలంటే ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాల్సిన అవసరముందన్నారు. టీఎస్ఆర్టీసీ పరిరక్షించుకోవడానికి సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం మంచి పరిణామని, ఇది తన హయాంలో జరుగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సీఎం



కేసీఆర్ గారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో ఎలక్ట్రిక్ ఏసీ బస్సులకు మంచి డిమాండ్ ఉందని, ఎయిర్ పోర్ట్ మార్గంలో తిరిగే బస్సుల్లో 80 శాతం ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) ఉందని అన్నారు. ప్రతి రోజు దాదాపు 6 వేల మంది ఏసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఈ స్ఫూర్తితోనే మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైదరాబాద్ కు తలమానికమైన ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా ప్రజలకు చేరువ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో 500 బస్సులను నడుపుతుండగా.. రాబోయే నాలుగు నెలల్లో 475 ఎలక్ట్రిక్ బస్సులను ఐటీకారిడార్ లో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మొత్తంగా ఈ ఆర్థిక ఏడాదిలో కొత్తగా 1860 ఎలక్ట్రిక్ బస్సులను వాడకం తేవాలని సంస్థ ప్లాన్ చేసిందని వివరించారు. పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణించి.. సంస్థను ఆదరించి, ప్రోత్సహించాలని కోరారు. ఈ కొత్త బస్సులను అత్యాధునిక హంగులతో రూపొందించామని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింతగా చేరువ చేసేందుకు టీఎస్ఆర్టీసీతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని ఒలెక్ట్రా సీఎండీ ప్రదీప్ రావు అన్నారు. ఈ బస్సులను త్వరగా ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు సంస్థ అధికారులు ఎంతోగానో కృషి చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్,ఈడీలు పురుషోత్తం, వెంకటేశ్వర్లు, కృష్ణకాంత్, సీఎంఈ రఘునాథరావు, ఎస్సీఎస్సీ జనరల్ సెక్రటరీ రమేశ్ ఖాజా, ఇన్ఫోసిస్ నుంచి వెంకటేశ్, వర్చుసా సెంటర్ హెడ్ కృష్ణ ఎదుల, ఒలెక్ట్రా మార్కెటింగ్ హెడ్ వేణుగోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో బీఆర్ఎస్ పని ఖతం

(మొదటి పేజీ తరువాయి..)

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని ప్రజలంతా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తుక్కుగూడా లో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్సోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని విస్మరించలేదని ఇప్పుడు కూడా అధికారంలోకి వచ్చిన తక్షణమే హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. టిఆర్ఎస్ కులాలు, మతాల పేరుతో రాజకీయం చేస్తుందని కాంగ్రెస్ అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని తెలిపారు. తుక్కుగూడాలో జరిగిన విజయభేరి సభకు నగరం నుండి భారీగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞత ధన్యావాదాలు తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ వడ్డేబోయిన నరసింహారావు మాట్లాడుతూ..కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందనే భయంతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. యావత్ దేశం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా కావాలని చూస్తుందని అన్నారు.

# లోక్ సభలో మహిళా బిల్లుపై నామ గళం

(మొదటి పేజీ తరువాయి..)

బుధవారం లోక్ సభలో మహిళా బిల్లుపై జరిగిన చర్చలో ఎంపీ నామ పాల్గొని మాట్లాడారు. బిల్లును బీఆర్ ఎస్ పార్టీ స్వాగతిస్తూ సమర్థిస్తుందని తెలిపారు. 128వ రాజ్యాంగ సవరణను, డీ లిమిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, 2024 ఎన్నికల్లో మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నామ కేంద్రాన్ని కోరారు. 1996లో దేవెగౌడ ప్రభుత్వం, 12వ లోక్ సభలో వాజపాయ్ ప్రభుత్వం, 13,15 లోక్ సభల్లో కూడా మహిళా బిల్లు ప్రస్తావనకు వచ్చిందని , కానీ ఆమోదించలేదని అన్నారు.15వ లోక్ సభకు సంబంధించి రాజ్యసభలో ఈ బిల్లు పాసయిందని, కానీ లోక్ సభలో పెండింగ్ లో పడిందని, ఇప్పటికైనా ఆమోదించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అయితే 2014 జూన్లో మొట్టమొదటి తెలంగాణా అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, కేంద్రానికి పంపించి, ఇప్పటికి 10 ఏళ్లయిందని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంల్లో సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని చెప్పారు. అలాగే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేస్తున్న ఘనత తెలంగాణా సీఎం కేసీఆర్ కు దక్కుతుందని నామ చెప్పారు. త్వరితగతిన మిగతా ప్రక్రియను పూర్తి చేసి, రానున్న ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్సీ ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్సీ ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్సీ ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్సీ ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది.
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# ఇల్లెందులో వైద్యం నిలువు దోపిడీ

- ప్లేట్ లెట్స్ పేరిట భారీగా వసూలు
- చివరకు చేతులెత్తేస్తున్న డాక్టర్లు
- పేదల రక్తంతో భారీ బిల్డింగ్‌లు
- మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట వేసేదెవరు

**(విజయం- ఇల్లెందు)**



ఇల్లందు నెంబర్ 2 బస్తికి చెందిన ఐదేళ్ల పాపను ఓ ప్రైవేటు వైద్యుడు దగ్గరికి తీసుకెళ్లారు. తల్లిదండ్రులు కంగారుపడుతూ తల్లడిల్లారు. ఏం పర్లేదని వైద్యుడు ఆ చిన్నారి తల్లిదండ్రులకు అభయమిచ్చాడు .నాలుగు రోజులు వైద్యం జరిగింది .ఆ తర్వాత పూర్తిగా కణాలు క్షీణించాయి .వెనువెంటనే ఖమ్మం తీసుకువెళ్లాలని వైద్యుడు రోగి తదితరులను సూచించాడు. అక్కడికి వెళ్లిన తర్వాత సీన్ రివర్స్ అయింది... పూర్తిగా రక్తకణాలు పడిపోయేంతవరకు ఏం చేస్తున్నారంటూ డాక్టర్ ప్రశ్నించాడు ఇప్పటికైనా సరైన సమయానికి తీసుకొచ్చారు లేకపోతే ఈ చిన్నారి ప్రాణాలు గాలిలో కలిసిపోయే వన్ టు భీకరంగా స్వరం వదిలాడు. అప్పటికప్పుడు ఎమర్జెన్సీ ఐసీయూలో పెట్టి వారం రోజులపాటు ట్రీట్మెంట్ ఇచ్చి పాపను బతికించాడు. సుమారు లక్ష రూపాయల ఖర్చు వచ్చింది. ఆ తల్లిదండ్రులు నిరుపేదలు విలువల కొట్టుకుంటూ బంధువుల దగ్గర అప్పులు తీసుకొచ్చి బిల్లు కట్టారు. అదే విషయం స్థానిక వైద్యులను ఆశ్రయించిన రోగి తల్లిదండ్రులకు ముందే చెబితే 10 నుంచి 20 వేల లో వైద్యం పూర్తయ్యేది .ఈ విషయాన్ని విజయం గుర్తు చేస్తుంది...ఉన్న నాలుకకు మందు ఇస్తే కొండ నాలుక ఊడిపోయినట్లు సామెత ఇల్లందులో కనిపిస్తుంది. పిల్లల వైద్యులు మొదట భరోసా ఇచ్చి తర్వాత చేతులు ఎత్తేస్తున్నారు. ఇలాంటి కేసులు వందల సంఖ్యలో ఉన్నాయి అనుబంధ హాస్పిటల్ కు పంపిస్తూ కమిషన్లు తీసుకుంటున్న సందర్భాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతుంది. ఒక నెంబర్ 2 బస్తిని కాదు కాకతీయ నగర్, 14 నెంబర్ బస్తి, ఎల్ బి ఎస్ నగర్, స్టేషన్ బస్తి తదితర చోట్ల అందరూ బాధితులే .వారంతా స్థానిక వైద్యులపై ఆధారపడి రోజుల తరబడి వైద్యం చేయించారు. చివరికి వైద్యులు చేతులెత్తేయడంతో ఖమ్మం ఆస్పత్రుల లో లక్షలు ఖర్చుపెట్టారు. .. అనుబంధ ల్యాబ్ లలో ఉదయం సాయంత్రం టెస్ట్ ల పేరుతో వేలకు వేలు దోచుకున్న దాఖలాలు ఉన్నాయి .అందులో పర్సెంటేజ్ రిఫర్ చేసిన వైద్యులకు ముడుతున్నట్లు సమాచారం. ఇంతే కాకుండా జలుబు దగ్గు జ్వరం వచ్చిన సూచించిన ఆసుపత్రికి సూచించిన ఆసుపత్రికి వెళ్లాలని రోగికి చెప్పడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అక్కడికి వెళ్తే బిల్లు తగ్గిస్తానని చెప్పుతో మోయలేని బిల్లు వేస్తున్నారు. ఇది తెలియని అమాయక జనం వారిని గుడ్డిగా నమ్మి మోసపోతున్నారు.

### - ల్యాబ్ దబ్:

ప్రైవేటు వైద్యులు వారి ఆసుపత్రుల్లో ల్యాబ్ లను నిర్మించుకున్నారు. వైద్యశాస్త్రం ప్రకారం డి ఎం ఎల్ టి చేసిన వారు మాత్రమే అర్హులు. అందుకు విరుద్ధంగా ఎటువంటి అనుభవం లేని వ్యక్తులతో పరీక్ష నిర్వహించి రోగిని అతలాకుతలం చేస్తున్నారు. పలుచోట్ల బయటపడింది. ఇల్లందు పట్టణంలో సుమారు 10 ల్యాబ్లు ఉన్నాయి తేటతెల్లమయింది .ఈ విషయమై డి ఎం అండ్ హెచ్ ఓ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సీజనల్ వ్యాధులు పుట్టుకొస్తున్నాయి .ఒక్కొక్క రీతిలో మనుషులను బలహీనపరుస్తున్నాయి . ప్లేట్లెట్స్ అంటే ఆషామాషీ కాదు తెల్ల రక్త కణాలు వాటిని అంచనా వేయడం అనుభవం ఉన్న వ్యక్తికే సాధ్యమవుతుంది. ఎటువంటి అనుభవం లేని వ్యక్తులు రిపోర్ట్ ఇవ్వడం వల్ల రోగి లక్షలు భరించాల్సి వస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి ఇల్లందు ప్రైవేట్ ఆస్పత్రులు ల్యాబ్లపై గురిపెట్టాల్సిన అవసరం ఉంది.



## 24న రాచమల్ల ఉపేందర్‌కు అభినందన సభ

**ఖమ్మం, సెప్టెంబర్ 20(విజయం న్యూస్):**

కీర్తి పురస్కారం పొందిన ప్రముఖ కథా రచయిత రాచమల్ల ఉపేందర్ కు ఈ నెల 24 న అభినందన సభ నిర్వహిస్తున్నట్లు అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అభినందన సభ వాల్ పోస్టర్ ను అవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం విడివోస్ కాలనిలో ఉన్న సర్వజ్ఞ పాఠశాలలో 20న సాయంత్రం 5 గంటలకు సభ జరుగుతుందని, ముఖ్య అతిధులుగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేందర్ కుమార్, ఉరిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఉరిమళ్ల సునంద, ప్రముఖ కవులు కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, కొల్లు వెంకటేశ్వర రావు, ప్రముఖ రచయిత్రి ఫణిమాధవి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. పోస్టర్ అవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ కవి సయ్యద్ షఫీ, సీనియర్ జర్నలిస్ట్ కొమిరే వెంకటేశ్వర్లు(కె.వి) , మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 25న ఆశా వర్కర్ల రాష్ట్రవ్యాప్త సమ్మె

**ఏన్కూరు, సెప్టెంబర్ 20(విజయం న్యూస్):**

ఈ నెల 25న ఆశా వర్కర్ల సమ్మె సైరన్ మోగింది. ఆశా వర్కర్లు ఈనెల 25న నుండి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సమ్మెలోకి వెళుతున్నట్లు ఏన్కూరు మండల ఆశా వర్కర్లు ప్రభుత్వ వైద్యాధికారి రాములుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనేక సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం పారితోషికాల పేరుతో అరకొరక వేతనాలు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఈ సమ్మె నోటీసులో పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా పిక్స్ వేతనం కోసం పోరాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏన్కూర్ మండల కార్యదర్శి ఏర్పుల రాములు, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఇన పనూరి అనురాధ, గుడిమెట్ల రజిత, భవాని పాల్గొన్నారు.



## ఖమ్మంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**(ఖమ్మం-విజయం న్యూస్):**

భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డ అరుణ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి , కేకు కట్ చేసి, టపాసులు కాల్చి, స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్సభలో ప్రవేశ పెట్టి 33 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆమోదముద్రకు అంగీకరించిన కేబినెట్కు మరియు ప్రధాని మోదీకి మహిళాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారత్లో సనాతనంగా మహిళ అంటే శక్తి స్వరూపిణిగా భావిస్తారని, మూడు దశాబ్దాల కల సాకారమయ్యేయిందని, నూతన పార్లమెంట్లో తొలి బిల్లు ఇదేనని, నారీశక్తి వందన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రభారీ సీనియర్ నాయకులు గెంటాల విద్యాసాగర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ శీలం పాపారావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దొడ్డ భవాని, సీనియర్ మహిళా మోర్చా నాయకురాలు కనమర్లపూడి పద్మ , జిల్లా కార్యదర్శి నీలిమ, దళిత మోర్చా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, జిల్లేల నాగరాజు, జిల్లా అదికారప్రతినిధి దనియాకుల వెంకటనారాయణ, రేగాన్, కనమర్లపూడి ఉపేందర్, గోలి ఫణి కుమారి, సుగుణ, నాగలక్ష్మి, నాగమణి,గజ్జెల శ్రీనివాస్, వీరస్వామి జిల్లా నాయకులు నాయకురాళ్ళు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 20(విజయం న్యూస్):**



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కొణిజర్ల మండలం తుమ్మలపల్లి ఆటో అడ్డాలో నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల వైస్ ఎంపీపీ దేరంగుల వెంకటరమణ, పార్టీ జిల్లా నాయకులు దేరంగుల బ్రహ్మం, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల వెంకన్న, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు మర్రి కృష్ణ, కోపెల మోహన్, వేముల కోటేశ్వరరావు, గుంటి మోహన్, రాజవరపు నాగేశ్వరరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ మోగిలయ్య సాహెబ్, కార్యదర్శి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని, ఎంపీ నామ నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. నామ సేవా నిరతిని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.

## వినాయక మండపం వద్ద నిత్యాన్నదానం...

**కారేపల్లి, సెప్టెంబర్ 20(విజయం న్యూస్)**



కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండ గ్రామంలో రెండో వార్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా వార్డు మెంబర్ బాలునాయక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో తొమ్మిది రోజులపాటు నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు. మొదటిరోజు డాక్టర్ పోలగాని శ్రీనివాస్ దంపతులు, సురేందర్ మనియార్ దంపతులు ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు.. అన్నదానం ఏర్పాటు చేసిన డాక్టర్ శ్రీనివాస్, సురేందర్ మనీయార్ ను రెండో వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, కాంగ్రెస్ ఆదివాసి గిరిజన సెల్ మండల అధ్యక్షుడు వాంకుడోతు గోపాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు దేగల ఉపేందర్ యాదవ్, మర్సకట్ల రోశయ్య, గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్, బానోతు రవి నాయక్, రామ్ సింగ్ పర్షియా, సెట్ రామ్, భావుసింగ్, యువకులు వీర భార్గవ్, అఖిల్, ఉదయ్, కుటుంబరావు, విష్ణు, హర్ష, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ మోసానికి ఖాతాలో 1.09వేలు డ్రా

### క్షణాల్లో పోలీసులను సంప్రదించగా రూ.59వేలను కాపాడిన కూసుమంచి పోలీసులు

### సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్త వహించండి: ఎస్ఐ

**(కూసుమంచి -విజయం న్యూస్)**

సైబర్ నేరానికి ఓ వ్యక్తి ఖాతాలో నుంచి భారీగా నగదు డ్రా అయ్యాయి. కూసుమంచి మండలం,నాయకన్ గూడెం గ్రామానికి చెందిన చిలక బత్తిని వెంకటేశ్వర్లు అను అతను ప్రైవేట్ ఉద్యోగం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. అయితే సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు రాగా అది చూసిన ఆ వ్యక్తి గుర్తు తెలియని వ్యక్తులు పంపించిన లింకులు క్లిక్ చేసి ఆ లింకులో ఉన్న సూచనలు పాటించి రూ. 1,09,000 డిపాజిట్ చేయగా పనిచేసినందుకు రావలసిన అమౌంట్ రాకపోగా అట్టి వ్యక్తి డిపాజిట్ చేసిన 109000 వేల రూపాయలు కూడా నష్టపోయానని తనను గుర్తుతెలియని వ్యక్తులు మోసం చేశారని, సైబర్ క్రైమ్ పోర్టల్1930 డయల్ చేసి ద్వారా వెంటనే ఫిర్యాదు చేయగా అతను చెల్లించిన అమౌంట్ లో నుంచి అకౌంట్లో రూ. 59,000 రూపాయలను హోల్డ్ చేయడం జరిగిందని కూసుమంచి ఎస్ఐ రమేష్ తెలిపారు. .వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేయగా ఎస్ఐ రమేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# రైతు రుణమాఫీని అర్హులైన వారందరికీ వర్తించేలా

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సీఎస్ శాంతికుమారి

**ఖమ్మం సెప్టెంబర్ 20(విజయం న్యూస్):**

రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్ష రూపాయలలోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ, జి. ఓ. 58, 59, గృహలక్ష్మి, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్లు సత్య ప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు



రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందని, అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారీగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం జి. ఓ. నం. 58, 59 ద్వారా అవకాశం కల్పించి 58 లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందని, 59 క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి నోటీసులు అందించడం జరిగిందని, జి ఓ నిబంధనల మేరకు ప్రభుత్వ రుసుము చెల్లించిన వారి భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తెలిపారు. ఇంటి నివాస స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారు స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో నివాస స్థలాలకు పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేసి మరింత సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడంతో పాటు సంపద వనాల క్రింద మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా అటవీ శాఖ అధికారి సిదార్ధ విక్రమ్ సింగ్, డిఆర్డిఓ పి.డి. విద్యాచందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సరిత, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి అనసూర్య, జడ్.పి.సి.ఇ.ఓ. వి.వి.అప్పారావు, పిఆర్ ఎస్.ఇ. చంద్రమౌళిశ్వర్రావు, ఇ.ఇ. కె.వి.కె.శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ.ఈ.వెంకట్రాం, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్,ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం, కల్లూరు అశోక్ చక్రవర్తి, గణేష్, ఎస్.డి.సి. రాజేశ్వరి, డి.సి.సి.బి. జి.ఎం. నర్మదా, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, కలెక్టరేట్ సూపరడెంట్స్ మదంగోపాల్, రంజిత్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సిబ్బంది. సమస్యలను సంస్కరించండి

**సిపిఐ, సిపిఎం నేతలు భాగం, నున్నా కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించిన అంగన్వాడీ సిబ్బంది.**

**(ఖమ్మం -విజయం న్యూస్)**

సమాజంలో సేవా రంగంలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని సమ్మెను విచ్చిన్నం చేయడానికి యత్నిస్తుందని వారు ఆరోపించారు. 10 రోజులుగా సమ్మె చేస్తున్న జంగన్వాడీ సిబ్బంది బుధవారం కలెక్టరేట్ ఎదుట





ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు సిపిఐ, సిపిఎం నేతలు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపక్షాల నేతలు మాట్లాడుతూ అన్నింటిలో ముందున్న అని చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం. అంగన్వాడీలకు సమకూర్చే సౌకర్యాలు, వేతనాలు ఇతర రాష్ట్రాల కంటే తక్కువగా ఉన్న ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తెలంగాణ ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు హెల్త్ కార్డులు, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నారని. మరికొన్ని రాష్ట్రాలు పదవి విరమణ తర్వాత కూడా సదుపాయాలు కల్పిస్తున్నాయని పింఛన్, పండుగ బోనస్లు ఇస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం మాత్రం గొప్పలు చెప్పుకుంటూ అంగన్వాడీల విషయంలో వివక్ష పాటిస్తుందని వారు. తెలిపారు. సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభించడమే కాకుండా విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. అదే పరిస్థితి కొనసాగితే అంగన్వాడీ కేంద్రాలకు రక్షణగా నిలబడతామని చామపక్ష నేతలు అంగన్వాడీలకు భరోసా ఇచ్చారు. తాళాలు వేసి బెదిరింపులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కలెక్టర్ ఐసిడిఎస్ పిడీలకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం నాయకులు యర్రా శ్రీకాంత్, వై. విక్రం, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు శింగు నర్సింహారావు, ఏఐటియుసి, సిఐటియు జిల్లా బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ. తోట రామాంజనేయులు, తుమ్మా విష్ణువర్ధన్. కళ్యాణం వెంకటేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, కోటీశ్వరి, సుభా. రాధా, నాగమణి, పాపారాణి, బేబీరాణి, పద్మ, నిర్మల, రమా, చానా పద్మ, అచ్చమాంబ, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామ్మూర్తి, జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.